క్లుప్తంగా

'కబ్జాదారులపై చర్యలు శూన్యం'

ఇచ్చోడ: మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో రోడ్లు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకునేందుకు పంచాయతీ అధికారులు వెనకడుగు వేస్తున్నారు. ఈనెల 10న సాక్షి దిన పత్రికలో 'కబ్జాకు గురవుతున్న రోడ్లు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన పంచాయతీ అధికారులు కబ్జాలకు పాల్పడిన వారికి నోటీసులు అందచేశారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయంపై పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్‌ను వివరణ కోరగా కబ్జాలను తొలగించే విషయంలో స్పష్టత ఇవ్వలేదు.

నూతన అడహక్ కమిటీ నియామకం

ఆదిలాబాద్‌రూరల్: బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కమిటీ ఎన్నికల కోసం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజలు, బుద్దిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో నూతన అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా రఘునాథ్ పవర్, ఉపాధ్యక్షుడిగా జాబడే రవి, ప్రధాన కార్యదర్శిగా అనిల్ సాల్వే, కోశాధికారి దయానంద్ కాంబ్లే, సలహాదారులుగా శైలేందర్ వాగ్మారే, దుర్గం శేఖర్, గంగారాం బోరేకర్, గౌతమ్ సింగన్కర్, సభ్యులుగా రాజు వాల్లే, గుల్షన్ బన్సోడె, ఉత్తం హనువతే, బాబు సోనులే, రవీందర్ జీవనే, దయానంద్ నర్వాడే, తదితరులను ఎన్నుకున్నారు.

వనదేవతలకు పూజలు



పూజలు చేస్తున్న నేతకాని కులస్తులు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని గంగన్నపేట్‌కు చెందిన నేతకాని కులస్తులు బుధవారం పచ్చిక తీర్థాలు నిర్వహించి, వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతిఏడాది వర్షాకాలం ప్రారంభంలో వనదేవతకు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వారు పేర్కొన్నారు. పంటలు సమృద్ధిగా పండి, సుఖ సంతోషాలతో చల్లంగా ఉండేలా చూడాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాజేశ్వర్, పద్మరావు, దేవానందం, గంగన్న, మల్లేశ్ పాల్గొన్నారు.

'బీఎస్పీతోనే బలహీన వర్గాలకు రాజ్యాధికారం'



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

ఇంద్రవెల్లి: బీఎస్పీతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం దక్కుతుందని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు జాంబ్రే లక్ష్మీకాంత్, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చారిజ సోయం రాందాస్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఆదివాసీ హక్కులు, చట్టాలు కాపాడాలంటే బీఎస్పీతోనే సాధ్యమవుతుందన్నారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు పెందోర్ అంకుష్, వావల్కర్ శివాజీ, సోన్‌కాంబ్లే సుకేశ్నా, జోందలే విజయ్, మెస్రం మురహరి, కాంబ్లే దీపక్ పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని మమతా జిన్నింగ్‌లో గల శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జోగు రామన్న హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. సనాతన ధర్మ ప్రాశస్త్యాన్ని తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి అభిషేకం, చక్రస్నానం, పూర్ణాహుతి, హారతి అందజేశారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ మంత్రి సి. రాంచంద్రారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

పరామర్శ

కైలాస్‌నగర్: ఇటీవల నాగ్‌పూర్‌కు వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురైన మాజీ ఎంపీ గొడం నగేశ్‌ను జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ పరామర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డులో గల ఆయన నివాసానికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఆవుకు అంత్యక్రియలు

బజార్‌హత్నూర్: మండలంలోని దిగ్నూర్ గ్రామంలో విఠలేశ్వర ఆలయానికి చెందిన ఆవు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. దీంతో గ్రామస్తులు భజన సంకీర్తనలు చేస్తూ శోభయాత్రగా తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

నర్సరీల్లో 'నారు'



నర్సరీలో పెంచుతున్న కూరగాయల నారు

- అందుబాటులో వివిధ రకాల కూరగాయల నారు
- నాణ్యతతో అందిస్తూ.. ఉపాధి
- రైతులకు తప్పిన పనిభారం

గుడిహత్నూర్: మండలంలో వాణిజ్య పంటలతో పాటు రైతులు కూరగాయలు పండిస్తున్నారు. కొందరూ కేవలం కూరగాయ పంటలపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. టమాట సాగులో మండలం ప్రసిద్ధిగాంచింది. టమాట పండించేందుకు భూమిని సిద్ధం చేసిన రైతులు ఆతర్వాత నాణ్యమైన టమాట విత్తనాలు కొనుగోలు చేసి చేలలోనే నారు మడి కట్టి, తగిన సమయం చూసి మొలకలు నాటుతారు. ఈ ప్రక్రియతో సమయం, డబ్బు అధికంగా అవుతుండడంతో కూరగాయల నారు నర్సరీ వ్యాపారం మొదలైంది. మండలంలో ప్రస్తుతం పదుల సంఖ్యలో కూరగాయల నారు నర్సరీలు ఏర్పాటయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న కూరగాయల రైతులు ఇక్కడి వచ్చి తమకు కావాల్సిన నారు తీసుకెళ్లి అదే రోజు నాటుకుంటున్నారు. వీటి వల్ల రైతులకు సౌకర్యవంతంగా ఉంటుంది. అలాగే నర్సరీ నిర్వాహకులు సైతం ఉపాధి పొందుతున్నారు.

నర్సరీతో ఉపాధి.. రైతులకు ఊరట

గత ఆరేళ్లుగా అనంతపురం జిల్లాకు చెందిన వారు ఇక్కడ వెజిటెబుల్ నర్సరీని ఏర్పాటు చేసుకొని కూరగాయల నారును అందుబాటులో ఉంచుతున్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులు నారు సకాలంలో సరైన పద్ధతిలో వేసుకోలేక పోయారు. దీంతో కూరగాయల నర్సరీలతో రైతులకు ఊరట కలుగుతోంది. రైతులు కోరుకున్న రకం నారు దొరకడంతో మండల రైతులే కాకుండా కూరగాయలు పండించే ఇచ్చోడ, ఇంద్రవెల్లి, బజార్‌హత్నూర్, ఆదిలాబాద్ మండల రైతులు సైతం కొనుగోలు చేస్తున్నారు.

నర్సరీలో ఇలా..

నర్సరీల్లో మిరప, టమాటా, క్యాబేజీ, కాలీఫ్లవర్, వంకాయ నారును అందుబాటులో ఉంచుతున్నారు. సమీప మండలాల్లో కూరగాయల సాగు ఉండడం వల్ల తాము ఇక్కడ నర్సరీని ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు ఎకరం పాటు స్థలం లీజుకు తీసుకొని రాతి స్తంభాలపై షేడ్ నెట్లు ఏర్పాటు చేసుకొని నర్సరీని నిర్వహిస్తున్నారు. కోకోపిట్ (టెంకాయ బూరుతో తయారైన ఎరువు)తో ప్రత్యేకమైన ట్రేలలో కూరగాయల నారును మొలకెత్తిస్తున్నారు. ప్రత్యేక వాతావరణ పరిస్థితులు ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల నూటికి నూరుశాతం గింజలు మొలకెత్తుతాయి. వీటిని డిమాండును బట్టి ఒక్కో మొలకను అమ్ముతున్నారు. ప్రస్తుతం మంచి రకం హైబ్రీడ్ టమాట 80 పైసలు, మిరప రూ.2, క్యాబేజీ, కాలీఫ్లవర్ రూ.2 నుంచి రెండున్నర రూపాయల వరకు అమ్ముతున్నారు.

నైపుణ్యం సాధిస్తేనే ఉపాధి



ఏ పనిలోనైనా నైపుణ్యం సాధిస్తేనే ఉపాధి దొరుకుతుంది. నేను నారు మొలకెత్తించడంలో నైపుణ్యం సాధించాను. ఇక్కడ నర్సరీ బాధ్యతలు చూసుకుంటాను. ఎంతో నమ్మకంతో పాటు నాణ్యమైన రకాల నారు పెంచుతున్నాం. రైతులు ఆర్డర్ ఇస్తే ఏనారునైనా అందిస్తా.

– పసారే పాండురంగ్, నర్సరీ నిర్వాహకుడు, డొంగర్‌గావ్

చాలా సౌకర్యంగా ఉంది



ఏటా కూరగాయలు పండిస్తా. ఎక్కువగా టమాట, వంకాయ సాగు చేస్తా. ఏరోజు నాటాలనుకున్నానో అదే రోజు నర్సరీల నుంచి అవసరమైన నారు కొనుగోలు చేసి నాటేస్తా. ఇది ఎంతో సౌకర్యంగా ఉంది. నారు మనమే వేసుకొని, సాగు చేయడం చాలా కష్టం.

– హెచ్. జనార్దన్, రైతు, లింగాపూర్

అటెన్షన్ ప్లీజ్..

మురుగు పారుతోంది



గుడిహత్నూర్: మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ మీసేవకు వెళ్లే రోడ్డుపై డ్రైనేజీ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. వర్షం కురుస్తే మురుగు రోడ్డుపై పారుతోంది. వెంటనే డ్రైయినేజీ పూడిక తీయించాలని స్థానికులు కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: ఇజ్జగిరి రాందాస్, పంచాయతీ కార్యదర్శి, ఫోన్: 94411 57826

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



అవగాహన కల్పిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: యువత పోటీతత్వాన్ని అలర్చుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జి శివ రాథోడ్ అన్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలపై అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ చేయించారు. జూలై 2న ఆన్‌లైన్‌లో క్విజ్ పోటీ ఉంటుందన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్, భూపెల్లి శ్రీధర్, సామ రూపేష్ రెడ్డి, తాహెర్‌ఖాన్ పాల్గొన్నారు.

బోథ్: ఆదిలాబాద్ జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతంగా చేద్దామని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఆదిలాబాద్ ఇన్‌చార్జి రాథోడ్ శివ అన్నారు. ఆదివారం బోథ్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జూలై 2న రాజీవ్‌గాంధీ క్విజ్ పోటీల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. మండలాల వారీగా యూత్ ప్రెసిడెంట్‌లను నియమిస్తామన్నారు. జిల్లా యూత్ ప్రెసిడెంట్ చరణ్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు సల్ల రవి, వినయ్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సాయిరెడ్డి, వినోద్ రెడ్డి, సాయికిరణ్‌రెడ్డి, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

'హామీలు విస్మరించిన ఎమ్మెల్యే రామన్న'



మాట్లాడుతున్న కంది శ్రీనివాస్ రెడ్డి

బేల: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ప్రజలను ఇచ్చిన హామీలను విస్మరించారని కాంగ్రెస్ జిల్లా నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం మండలంలోని కోగ్దూర్, మాంగ్రుడ్, పాటన్ గ్రామాల్లో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలో రాగానే చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జైనథ్ మండలం తర్నం బ్రిడ్జి దుస్థితికి ఎమ్మెల్యే జోగు రామన్ననే కారణమని విమర్శించారు. ఎమ్మెల్యే కుమారుడు రిమ్స్‌లో ఉద్యోగాలను అమ్ముకున్నాడని మండిపడ్డారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా.. ఆదిలాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, జైనథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాంఖడే వామన్, దేవ్‌తాళే విఠల్, గిమ్మ సంతోశ్, నాగర్కర్ శంకర్, మడావి చంద్రకాంత్, అశోక్‌రెడ్డి, దీపక్‌రావు, చిత్రు, భీంరావు పటేల్ పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే జోగు రామన్న



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాందా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఆదివారం ప్రారంభించారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమాన్ని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజల సొమ్మును అదానీ, అంబానీలకు ధారాదత్తం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్రం ధరలు పెంచి పెత్తందారులకు దోచిపెడితే.. సీఎం కేసీఆర్ ప్రజలకు సంక్షేమ పథకాలను ఇచ్చి వారికి అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గండ్రత్ రమేశ్, రోకండ్ల రమేశ్, మెట్టు ప్రహ్లాద్, ఆరె నరేశ్ పాల్గొన్నారు.

లారీ ఓనర్లు, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

కైలాస్‌నగర్: లారీ ఓనర్లు, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఇటీవల ఎన్నికైన ఆదిలాబాద్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకర కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైన అధ్యక్ష, కార్యదర్శులు మమ్మద్ అక్బర్, పట్వాన్ సర్దార్ సింగ్‌లకు నియామక పత్రాలు అందచేశారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలి

కైలాస్‌నగర్: అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆడిటోరియంలో ఆదివారం కిరాణా, జనరల్ స్టోర్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్త నిల్వలు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, ఆర్ఎంవో చంపత్‌రావు, తిప్పె స్వామి, శేఖర్, గణేశ్ పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

నార్నూర్: ఆసిఫాబాద్ (కేబీ) జిల్లా కేంద్రంలో ఈనెల 30న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. ఆదివారం మండలంలోని భీంపూర్‌లో బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వస్తున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని సూచించారు. సమావేశంలో నాయకులు యునాస్ అక్బని, మేస్రం హనుమంతరావు, ఎంపీపీ కనక మోతుబాయి, ఆడియో సురేశ్, ఊర్వత రూప్‌దేవ్, కాంతారావు దుర్గే, కాంబ్లే ఉదయ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన నాయకులు



ఎమ్మెల్యే బాపురావును పరామర్శిస్తున్న నాయకులు

ఎదులాపురం: ఇటీవల రోరోడ్డు ప్రమాదంలో గాయపడిన బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును సీపీఎం నాయకులు ఆదివారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును ఎమ్మెల్యే వివరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, లంక రాఘవులు, బండి దత్తాత్రే, అన్నమొల్ల కిరణ్, ఆశన్న పాల్గొన్నారు.

నేరడిగొండ: ఎమ్మెల్యే రాథోడ్ బాపురాను నేరడిగొండ లీడ్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పరామర్శించారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. షేక్ వాజిద్, సయ్యద్ సాబీర్, ఎండీ సద్దాం, షేక్ అర్షద్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీపీ రాథోడ్ సజన్, బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు తిత్రే నారాయణ సింగ్, దావుల భోజన్న, బీఆర్ఎస్ నాయకులు పండరీ, జాదవ్ మహేందర్, శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, మందుల రమేశ్ ఎమ్మెల్యే బాపురావును పరామర్శించారు.

తలమడుగు: శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎమ్మెల్యే బాపురావును ఆదివారం జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిరాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, మొట్టె కిరణ్‌కుమార్, సునీతరెడ్డి ఎమ్మెల్యే నివాసంలో పరామర్శించారు. ప్రమాదం తీరును అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రకాశరావు, దేవిదాస్ పాల్గొన్నారు.

రేపు రక్తదాన శిబిరం

ఆదిలాబాద్: ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో గ్యారేజీలో మంగళవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు రక్తదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదాతలు తమ పేరు నమోదు చేసుకునేందుకు 99592 26002, 73828 40334 సంప్రదించాలన్నారు.

అన్నదానం

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణ పరిసర ప్రాంతాల్లోని నిరుపేదల ఆకలిని తీర్చేందుకు సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్‌శాఖ ఉద్యోగి బొబ్బిలి శిరందర్ పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు సుధీర్ కుమార్ సంగెం, మహేందర్ రెడ్డి, సలీమ్, సుభాష్, శేఖర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

ఆదిలాబాద్: నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవరుచుకోవాలని జిల్లా కేంద్రంలోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కేంద్ర నిర్వాహకురాలు రేవతి బెహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విశ్వవిద్యాలయ కేంద్రంలో ఆదివారం మాతేశ్వరి జగదాంబ సరస్వతి అవ్యక్త దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మోదీ పాలనలో దేశం సురక్షితం



ఇంటింటా ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

- కేంద్ర పథకాలపై బీజేపీ నాయకుల ప్రచారం

తాంసి: నరేంద్ర మోదీ పాలనలో దేశం సురక్షితంగా ఉందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. భీంపూర్ మండలంలోని భీంపూర్, గుంజాల, మర్కగుడ, సంటర్ సాంగ్వి, వడగావ్, దబ్బ కుచ్చి, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఇంటింకీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. అతికొద్ది రోజుల్లో భారత్ ప్రపంచంలో మొదటి స్థానానికి చేరుకుంటుందన్నారు. టాయిలెట్లు, రోడ్లు, డంపింగ్ యార్డులు, ఇంకుడు గుంతలు, శ్మశానవాటికలకు నిధులు కేంద్రమే ఇస్తుందన్నారు. కార్యక్రమంలో భీంపూర్ మండల అధ్యక్షుడు జజ్జరి రాకేశ్, జనరల్ సెక్రెటరీ గుర్ల నారాయణ, ఎంపీటీసీ రెడ్డివార్ రమేశ్, ప్రవీణ్ రెడ్డి, సుర్పం అరుణ్, రాథోడ్ నవీన్, గజానన్ యాదవ్, సంజీవ్, వెట్టి సంబాజీ, మెస్రం సోమేశ్వర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో దేశం

ఇంద్రవెల్లి: ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన విజయాలను ప్రజలకు వివరించేందుకు మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండలంలోని ఏమాయికుంట, బుర్సన్‌పటార్ గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్వాల్ విజయ్‌సింగ్, మోరే దిలీప్, మస్కే రాజువర్ధాన్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండలంలోని కామాగిరిలో ఆదివారం బీజేపీ నాయకులు కేంద్ర పథకాలపై అవగాహన కల్పించారు. బీజేపీ ప్రభుత్వం దేశ రక్షణ, ప్రజల రక్షణ కోసం ఎన్నో చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ, కిష్టారెడ్డి, కదం బాబారావు, పోశెట్టి, జాదవ్ రాములు పాల్గొన్నారు.

అంకాపూర్‌లో వైద్య శిబిరం



వైద్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకాపూర్‌లో శ్రీనివాస నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ అశోక్, రమ 250 గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి నరేందర్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉచితంగా వైద్యసేవలు అందించడం అభినందనీయమ, దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న, ఆపరేషన్లు అవసరమైన వారికి నర్సింగ్ హోమ్‌లో ఉచితంగా శస్త్ర చికిత్సలు అందించేలా నిర్ణయం తీసుకోవడం గొప్ప కార్యకమని అన్నారు. అనంతరం శ్రీనివాస నర్సింగ్‌హోమ్ వైద్యులను గ్రామస్తులు సన్మానించారు. వైద్యులు శ్యామ్‌ప్రసాద్, విఠల్, విజయలక్ష్మి, ఆదర్శ్‌రెడ్డి, నివేదిత రెడ్డి, శ్యామల రాణి, శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ విలాస్, పటేల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతకు పరాభవం

తాంసి: కాంగ్రెస్ గడప గడపకూ ప్రచారంలో భాగంగా ఒక్కొక్కరుగా కాదు నియోజకవర్గంలో నాయకులు అందరూ వచ్చి ప్రచారం చేయాలని భీంపూర్ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. భీంపూర్ మండలంలోని అర్లి(టి)లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడిని గ్రామానికి చెందిన నాయకులు అడ్డుకున్నారు. ప్రచారం చేయాలంటే ముందుగా నాయకులకు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలన్నారు. దీంతో ఆ నాయకుడు వెనుదిరగాల్సిన వచ్చింది. నియోజకవర్గంలో నాయకులు ఐక్యంగా లేకపోవడంతో కార్యకర్తలు ఎవరికి మద్దతు ఇవ్వాలో తెలియని సందిగ్ధం నెలకొంది.

విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలో జూలై 10న కుమురం భీం విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని కుమురం భీం విగ్రహ ఆవిష్కరణ ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న కుమురం భీం విగ్రహావిష్కరణకు ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు గోడం గణేశ్, శ్యాంరావు, పరమేశ్వర్, జంగు బాపు, మోహన్, తానాజీ, శ్రీనివాస్, రాజు, మనోజ్, శుక్లాల్, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి'



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ముదిరాజ్‌లు

సిరికొండ: హుజురాబాద్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని మండలంలోని ముదిరాజ్ కులస్తులు డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్తుడైన జర్నలిస్టు అజయ్‌ను కులం పేరుతో దూషించిండం సరికాదన్నారు. అంతకు ముందు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పెంటన్న, మాల్లారెడ్డి, అమోల్, సుదర్శన్, విలాస్, నర్సింలు, మల్లేశ్, ఆశన్న, విజయ్, సంతోశ్, వీరన్న, రమేశ్ పాల్గొన్నారు.